## గాలికుంటు నివారణకు ప్రత్యేక చర్యలు

ఘట్ కేసర్, ఏప్రిల్ 17: పశువులను గాలికుంటు వ్యాధుల నుంచి రక్షించేందుకు గాను ప్రత్యేక వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టినట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ పద్మిని తెలిపారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్, ఎదులాబాద్ గ్రామాల్లోని 38 ఆవులు, 150 గేదెలకు గురువారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఘట్ కేసర్ మండలంలో 3984 గేదెలు, 1881 ఆవులు ఉన్నట్లు చెప్పారు. నెల రోజుల్లో 100శాతం టీకాలు కార్యక్రమాన్ని పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

శామీర్‌పేట, ఏప్రిల్ 17: ట్రాఫిక్ నిబంధనలపై ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం తూంకుంట మున్సిపాలిటీ పరిధి మండలంలోని వివిధ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవన్నారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీలు నిర్వహించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిశ్వాని స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎంబీఏ డైరెక్టర్ మీర్ ఇర్ఫాన్ ఉల్ హక్, సీఐ శ్రీనాథ్, మేడ్చల్ ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

ఉప్పల్, ఏప్రిల్ 17 : చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ గురువారం జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను తన కార్యాలయంలో గురువారం కలిశారు. డివిజన్‌లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో కార్మికుడు మృతి

మేడ్చల్, ఏప్రిల్ 17 : అనుమానాస్పద స్థితిలో కార్మికుడు మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...మేడ్చల్ పట్టణంలోని నూతనంగా ఏర్పాటు చేసిన ఒక ప్రైవేట్ హస్పటల్‌లోనిపై గదిలో ఉత్తర్‌ప్రదేశ్ చెందిన శ్రీ హరిష్(22) నివాసం ఉంటూ 45 రోజులుగా ఎలివేషన్ పనులు చేస్తున్నాడు. గురువారం కార్మికుడు మృతి చెందినట్లు యజమాన్యం సమాచారం అందించడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, విచారణ జరుపుతున్నారు.

## అండర్ 14లో రామ్‌చరణ్‌కు గోల్డ్ మెడల్

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 17: కేంద్రీయ విద్యాలయ సంఘటన్ హైదరాబాద్ రీజినల్ స్పోర్ట్స్‌మీట్ బ్యాడ్మింటన్ పోటీలు గురువారం ముగిశాయి. ఇందులో భాగంగా అండర్ 14 విభాగంలో నేరేడ్‌మెట్ యాప్రాల్ గరుడ బ్యాడ్మింటన్ అకాడమికి చెందిన క్రీడాకారులు రామచరణ్ గోల్డ్ మెడల్ సాధించగా అదే అకాడమికి చెందిన అండర్ 14 క్యాటగిరిలో మానస్వీ గోల్డ్ మెడల్ , సాన్వీ బ్రాంజ్ మెడల్ సాధించినట్లు అకాడమి కోచ్ నరేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం విజయం సాధించిన క్రీడాకారులను అకాడమి నిర్వాహకులు వేణు చుక్కల, బొమ్మగాని వెంకట్, మేనేజర్ రితీష్‌లు అభినందించారు.

# కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాలకు అన్యాయం

- జవహర్‌నగర్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం
- పాల్గొన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



జవహర్‌నగర్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మేడ్చల్, ఏప్రిల్17(నమస్తే తెలంగాణ): రాష్ట్రం అంతటా అతలాకుతలంగా ఉందని, కరోనా ఉన్న సమయం కంటే కాంగ్రెస్ పాలన అధ్వాన్నంగా ఉందని మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి విమర్శించారు. గురువారం జవహర్‌నగర్‌లో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక కార్యక్రమంలో పాల్గొన్న మల్లారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో తాగు, సాగునీరు లేక,కరెంట్ సరిగా రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యాపారాలు సరిగా నడవడం లేదన్నారు. రియల్‌ఎస్టేట్ మొత్తం పడిపోయిం దన్నారు. ప్రజల వద్ద డబ్బులు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని మల్లారెడ్డి చెప్పారు. ప్రజ లు ఎవరు కాంగ్రెస్ పాలనలో సుఖంగా లేరని కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం బాగుపడుతుందని ప్రజలు చెప్పుకుంటున్నారన్నారు. ఎన్నో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. తమ కష్టాలను తీర్చుకునేందుకు భూములు అమ్ముకుందామన్న అమ్ముడు పోవడం లేదన్నారు. ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేసి అన్ని రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్సే, మూడు సంవత్సరాలు ఓపిక పట్టండి మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ కావడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ కు భారీ సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని మల్లారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ మేయర్ కావ్య, నాయకులు కొండల్ ముదిరాజ్, సంగీత రాజశేఖర్, శ్రీవాణి శ్రీనివాసరెడ్డి, సతీశ్, నవీన్‌గౌడ్ లలిత తదితరులు పాల్గొన్నారు.

# దాడి చేసినందుకే హత్యకు కుట్ర

### దంపతులతో పాటు నలుగురు దుండగులు రిమాండ్

ఘట్‌కేసర్, ఏప్రిల్ 17: తండ్రి ఆస్తిలో వాటా ఇవ్వకపోగా తమపై దాడి చేశారనే పగ పెంచుకుని హత్యకు కుట్ర పన్నిన సోదరి బావతో పాటు మరో నలుగురిని రిమాండ్‌కు తరలించిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ పి.పరశురాం కథనం ప్రకారం... అంకుషాపూర్‌కు చెందిన బోనాల పెంటయ్య కుమారులైన బోనాల రాజశేఖర్, బోనాల ఈశ్వర్‌లకు అయన కుమార్తె లావణ్య అల్లుడు మేడ్చల్ శ్రీనివాస్‌ల మధ్య ఆస్తితగదాలు కొంతకొలంగా నడుస్తున్నాయి. తండ్రి ఆస్తిలో వాటా ఇచ్చేందుకు అంగీకరించకపోగా దాడికి పాల్పడ్డారని కూతురు, అల్లుడు హత్యకు కుట్రపన్నారు. టోలిచౌకికి చెందిన ఎండీ ఇర్ఫాన్, షేక్ సాహిల్ బాబా, ఎండీ సల్మాన్‌తో పాటు మరో బాలుడుకి సుపారీ ఇచ్చి బుధవారం అంకుషాపూర్ కు పంపించగా అనుమానించిన స్థానికులు పట్టుకోని పోలీసులకు సమాచారం అందించారు. వీరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టగా గచ్చిబౌలి మసీద్ బండకు చెందిన మేడ్చల్ శ్రీనివాస్ తమను బోనాల ఈశ్వర్ పై దాడి చేయాలనీ పంపించినట్లు తెలిపారు. వారి ఇంటి లోకేషన్ షేర్ చేసి అతని ఫొటో పంపాడని తెలిపారు. శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకున్న విచారించగా బోనాల రాజశేఖర్, ఈశ్వర్ స్వయాన తన భార్య లావణ్య సోదరులను వీరికి గతం నుంచి ఆస్తి తగదాలు ఉన్నాయి. ఇంతకుముందు తన బావమరుదులు ఈశ్వర్, రాజశేఖర్‌లు తమపై దాడి చేశారని, వారిపై పగతీర్చుకోవడానికే నలుగురు దుండగులతో దాడిచేయించాల నుకున్నానని శ్రీనివాస్ తెలిపారు. బావమరుదులు హత్యకు కుట్ర పన్ని దుండగులను పంపిన శ్రీనివాస్ అతని భార్య లావణ్య, ఇర్ఫాన్, సల్మాన్,సాహిల్‌ను గురువారం రిమాండ్ కు తరలించగా బాలున్ని జువైనల్ హోంకు తరలించి కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

ఉప్పల్, ఏప్రిల్ 17 : చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ గురువారం జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను తన కార్యాలయంలో గురువారం కలిశారు. డివిజన్‌లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు మరమ్మతులు చేపట్టాలి



అంగన్‌వాడీ కేంద్రంలోని కిచెన్‌ను తనిఖీ చేస్తున్న అడిషనల్ కలెక్టరేట్ రాధికా గుప్తా

శామీర్‌పేట, ఏప్రిల్ 17: శిథిలావస్థకు చేరుకున్న అంగన్‌వాడీ కేంద్రాలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె శామీర్‌పేటలో పర్యటించి, అంగన్‌వాడీ కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంతో పాటు ప్రాథమిక పాఠశాలలో మరమ్మతు పనులు చేపట్టి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ వెంకట గోపాల్, డిప్యూటీ ఈఈ సునీత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, సిబ్బంది పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే... క్షయవ్యాధి నివారణ

జవహర్‌నగర్, ఏప్రిల్ 17: పౌష్టికాహారంతోనే క్షయ వ్యాధిని నివారించవచ్చని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శుష్మ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం టీబీ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా ప్లాన్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సహకారంతో 30మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ ప్రమీల, టీబీ సూపర్‌వైజర్ ఫాతిమా, సిబ్బంది జైహింద్, రామకృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విశ్వవిద్యాలయం తొలి వీసీకి ఎమ్మెల్యే సన్మానం



వీసీ శ్రీనివాస్‌ను సన్మానించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్, ఏప్రిల్ 17: సమ్మక్క-సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం తొలి వైస్‌ఛాన్సలర్‌గా నియమితులైన ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్‌ను గురువారం హబ్సిగూడలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనం గా సన్మానించారు.హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ఇంగ్లీష విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యుడిగా, ఆరోరా ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చి అకాడమీలో వైస్‌ఛాన్సలర్‌గా ఆయన ప్రస్తు తం కొనసాగుతున్నారు. ఆయన అనుభవం గిరిజన విశ్వవిద్యాలయం పురోభివృద్ధికి దోహదపడాలనిఎమ్మెల్యేఆకాంక్షించారు. కార్యక్రమంలో సురేశ్‌కుమార్, ఉన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం



చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

జవహర్‌నగర్, ఏప్రిల్ 17:ప్రజల దాహార్తి తీర్చడం అభినందనీయమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని సాయి బాబాకమాన్ సమీపంలో మాజీ కార్పొరేటర్ జిట్టా శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య సమక్షంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మేక లలితాయాదవ్, సంగీతారాజశేఖర్, సతీష్‌కుమార్, బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, జవహర్‌నగర్ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌చారి, నాయకులు నర్సింహయాదవ్, ప్రసాద్ గౌడ్, నవీన్‌గౌడ్, మహేశ్, ఖాసీం, ప్రశాంతి, శోభా, మంజుల పాల్గొన్నారు.




## పీహెచ్‌సీకి వైద్య పరికరాలు అందజేత

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 17: కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా చెన్నైలోని కెరీర్ ట్రీ హెచ్ఆర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యునైటెడ్ స్టేట్స్ ఫార్మకోపియా సహకారంతో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వినియోగానికి వైద్య పరికరాలను సమకూర్చింది. డెలివరీ బెడ్లు, బేబీ వార్మర్లు, బయోకెమిస్ట్రీ ఎనలైజర్‌లు, సెల్ కౌంటర్ మెషీన్‌లు తదితర పరికరాలను కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డా ఉమాగౌరికి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సత్యవతి, డా సత్యవతి కార్యాలయం సూపరింటెండెంట్ మహమ్మద్ సలీం, ఎన్‌హెచ్ఎం జిల్లా ప్రోగ్రాం అధికారి మంజుల రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## హైమాస్ట్ లైట్లకు మరమ్మతులు చేయండి

కీసర, ఏప్రిల్ 17: కీసరలోని ప్రధాన చౌరస్తాలో హైమాస్ట్ లైట్లు వెలగడం లేదం టూ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. గురువారం దమ్మాయిగూడ కమిషనర్ నాగమణిని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పలు సమస్యలపై కలిశారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నేతలు కోశాధికారి శ్యాంకుమార్, సంయుక్త కార్యదర్శి కట్ట శంకర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాట్లు

ఉప్పల్, ఏప్రిల్ 17: ప్రభుత్వ స్థలాల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మార్వో టి,వాణిరెడ్డి అన్నారు. ఉప్పల్ ఎమ్మార్వో టి,వాణిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఉప్పల్ ఆర్ఐ సామ్సన్ పాల్, జూనియర్ అసిస్టెంట్లు ఎం,అలివేలు, వెంకన్న, రెవెన్యూ అధికారులు ఉప్పల్ మండల పరిధిలోని ఉప్పల్, కళ్యాణపురి, సీతారామ కాలనీలోని సర్వేనెంబర్ 789/1లో ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉప్పల్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సాయుధ దళాలకు...సాంకేతిక తోడైతే విజయమే

జవహర్‌నగర్, ఏప్రిల్ 17: సాయుధ దళాలకు అత్యాధునిక సాంకేతికత తోడైతే విజయాలు సాధించవచ్చని, ఏఐ వంటి సాంకేతికతో భారత్ వృద్ధి చెందుతుందని, యుద్ధవీరులకు టెక్నాలజీతో కూడిన ఆవిష్కరణలు అందించాలని రక్షణశాఖ డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాకేష్ కపూర్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్‌లో డిఫెన్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి పూణే, బిట్స్ పిలానీ క్యాంపస్ సహకారంతో గురువారం 'ఏ సినర్జిస్టిక్ రీసెర్చ్ ఇన్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ టెక్నాలజీస్' అనే ఉమ్మడి వర్క్‌షాపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డైట్ పూణే వైస్ ఛాన్సిలర్ డాక్టర్ బీహెచ్‌వీఎస్ నారాయణమూర్తి, బిట్స్ పిలానీ వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ రాంగోపాల్ రావు వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. యుద్ధాలలో జవాన్లు ఎలాంటి టెక్నాలజిని అందిపుచ్చుకోవాలనే అంశంపై పలువురు వక్తలు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు, డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్ డాక్టర్ సతీష్‌రెడ్డి, దక్షిణ భారత్ ఏరియా జీవోసీ లెఫ్టినెంట్ జనరల్ కరణ్‌బీర్‌సింగ్ బరర్, ఆనంద్‌ప్రకాశ్ బడోఆలా, డిఆర్‌డీవో, ఇండియన్ ఎయిర్‌ఫోర్స్, ఆర్మీ డిజైన్ బ్యూరో ప్రతినిధులు పాల్గొన్నారు.

## 20 నుంచి లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

కాప్రా,ఏప్రిల్ 17: కాప్రా లోని లక్ష్మి చెన్న కేశవ స్వామి ఆలయ 18వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 20 నుంచి 23 వరకు నిర్వహించనున్నట్టు ఆలయం ప్రతినిధులు తెలిపారు.బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరారు.

### ఆలయ ట్రస్టు బోర్డు సభ్యుల ప్రమాణస్వీకారం

లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ ట్రస్టు బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం గురువారం జరిగింది. ఆలయ కమిటీ ధర్మకర్తలుగా పొట్టుబాబురావు, పడమటి మల్లారెడ్డి, గుడ్డి సత్యానారాయణ,ఉప్పల వినోద్ కుమార్, ఓర్ల శ్రీధర్‌రెడ్డి, పబతి నరేందర్‌గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజు ఆలయ ఈవో కృష్ణమాచారి, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్, మాజీ కార్పొరేటర్ ధన్‌పాల్ రెడ్డి, పావనీమణిపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, అంజిరెడ్డి,రాఘవరెడ్డి,కాశెట్టి ప్రసాద్, పెద్ది నాగరాజు,పెద్ది శ్రీనివాస్, భూపాల్ రెడ్డి, అజీజ్ పాల్గొన్నారు.

# భూ భారతిపై అవగాహన పెంచుకోవాలి

### అధికారుకలు కలెక్టర్ ఆదేశం



అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 17 : నూతన ఆర్ఓఆర్ చట్టం భూ భారతిపై అవగాహన పెంచుకోవాలని అధికారులకు కలెక్టర్ గౌతం సూచించారు.గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులకు అవగాహన కల్పించేందుకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టంలోని అన్ని అంశాలను క్షుణ్ణంగా చదివి అవగాహన పెంచుకోవాలన్నారు. 1989 ఆర్ఓఆర్ చట్టం లోని అంశాలు భూభారతిలోని అంశాలు కొంత వరకు ఒకేలా ఉన్నాయని, ధరణిలో లేని అధికారాలు భూభారతిలో ఉన్నాయన్నారు. ఈ అధికారాలతో రెవెన్యూ అధికారులపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. ప్రతీది ఆన్‌లైన్ ద్వారా డిజిటల్ రికార్డులను నిర్వహించాలని కలెక్టరు అధికారులకు సూచించారు. రెవెన్యూ అధికారులకు పూర్తిస్థాయి అధికారాలు వచ్చే వరకు ప్రొసిడింగ్స్ ద్వారా మాన్యువల్‌గా నిర్వహించాలని, నూతన మార్గదర్శకాలను పాటించాలన్నారు. ప్రభుత్వం ఆధార్ తరహాలో భవిష్యత్‌లో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో 'భూధార్' తీసుకురాబోతుందని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం ఉందని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమిసర్వే చేసి,మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈనెల 19 నుంచి జిల్లాలో సదస్సులు నిర్వహించి, భూభారతి చట్టంపై ప్రజలకు, రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టరు ఆదేశించారు. ఈసమావేశంలో డీఆర్వో హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, ఆర్డీవోలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాశ్, డిప్యూటీకలెక్టర్ వంశీ మోహన్ పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి సీఐటీయూ కృషి



కార్మికురాలికి ఒప్పంద పత్రం అందజేస్తున్న పరిశ్రమ యాజమాన్యం, సీఐటీయూ నాయకులు

చర్లపల్లి, ఏప్రిల్ 17: పారిశ్రామికవాడలలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి సీఐటీయూ కృషి చేస్తుందని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు, జిల్లా సీఐటీయూ సహాయ కార్యదర్శి శ్రీనివాసులు పేర్కొన్నారు. చర్లపల్లి పారిశ్రామికవాడలోని వినాయక పాస్టనర్స్ పరిశ్రమలో పనిచేసే కార్మికురాలు అపర్ణ నాలుగు సంవత్సరాల క్రితం ప్రమాదానికి గురికావడంతో ఆమె ఆపరేషన్‌కు అయ్యే ఖర్చును పరిశ్రమ యజమాన్యం చెల్లించేలా సీఐటీయూ ఆధ్వర్యంలో ఒప్పందం చేసుకున్నారు.కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

## పార్కు స్థలాన్ని కాపాడాలి

మేడ్చల్: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కేఎల్ఆర్ వెంచర్ ఫేజ్1లో ఉన్న పార్కు స్థలాన్ని కాపాడాలని మేడ్చల్ మున్సిపాలిటీ కమిషనర్, తహసీల్దార్ కార్యాలయంలో సీపీఎం ఆధ్వర్యంలో సీపీఎం మండల కార్యదర్శి ఎంపీ నరేశ్ గురువారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొమురయ్య, నర్సింగ్ రావు, రమేశ్, బాలకిరణ్, ప్రశాంత్, కిరణ్ పాల్గొన్నారు.

## ఇటుక బట్టీ కార్మికుడి మృతి

మేడ్చల్, ఏప్రిల్ 19: ఇటుక బట్టీలో పని చేసే కార్మికుడు మృతి చెందిన సంఘటన శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కుషా పహరియా(38) శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆలియాబాద్‌లో ఉన్న ఎస్ వీసీఈవీసీ ఇటుక బట్టీలో కొంత కాలంగా కూలీగా పని చేస్తున్నాడు. బుధవారం రాత్రి భోజనం ముగించుకుని ఇటుక బట్టీలు కాల్చడానికి సిద్ధంగా ఉన్న ఒక ఇటుక బట్టి పైన పడుకున్నాడు. ఉదయం ఐదు గంటలకు అతడు పనిలోకి రావాల్సి ఉండగా రాకపోవడంతో తోటి కార్మికుడు గోవర్ధన్ ఫోన్ చేయగా తీయలేదు. అనుమానంతో ఇటుక పట్టి మీదకకి వెళ్లి చూడగా స్పృహ లేకుండా పడి ఉన్నాడు. వెంటనే 108కి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి వచ్చిన 108 సిబ్బంది పరీక్షించి మృతి చెందినట్టు నిర్ధారించాడు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## ఉప్పల్‌లో పలు ఇండ్లల్లో చోరీకి యత్నం

ఉప్పల్, ఏప్రిల్ 17 : ఉప్పల్‌లోని రాఘవేంద్ర కాలనీ, అన్నపూర్ణ కాలనీ, కళ్యాణపురి కాలనీ, కుమ్మరి బస్తీల్లో బుధవారం అర్ధరాత్రి ఇండ్లల్లోకి దొంగలు చొరబడ్డారు. ఈ దృశ్యాలు సీసీ కెమెరాల్లో నమోదయ్యాయి. పలు ఇండ్లల్లో చోరీకి విఫలయత్నం చేసినట్లు తెలుస్తోంది. అదేవిధంగా రెక్కీ నిర్వహించారా లేదా చోరీకి కోసం వెళ్లారా అనేది తెలియాల్సి ఉంది. అయితే ఇప్పటివరకు ఎలాంటి చోరీ జరగలేదు. ఈ విషయంపై స్థానిక కాలనీవాసులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే కాలనీల్లో రాత్రి పోలీసు గస్తీ పెంచాలని కోరారు. ఈ విషయంపై ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి మాట్లాడుతూ పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని, చోరీల అడ్డుకట్టకు తగిన చర్యలు చేపడతామని తెలిపారు.

## చెరువుల సుందరీకరణకు చర్యలు చేపడుతాం

ఉప్పల్, ఏప్రిల్ 17 : చెరువుల సుందరీకరణకు కృషి చేస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ శాంతి అన్నారు. ఈ మేరకు నాచారంలోని పటేల్ కుంట చెరువు సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పటేల్ కుంట చెరువులో విపరీతంగా పెరిగిపోయిన గుర్రపు డెక్క తొలగించాలని జోనల్ కమిషనర్‌కు ప్రత్యేకంగా విన్నవించామనారు. త్వరలోనే పటేల్ కుంట చెరువులో కూడా ఎఫ్‌టీసీ యంత్రం ద్వారా గుర్రపు డెక్క తొలగిస్తామని జోన ల్ కమిషనర్ హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఎంటమాలజీ సిబ్బందితో గుర్రపు డెక్కపై కెమికల్ స్ప్రే చేయిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజన్‌శేఖర్, ముత్యం రెడ్డి, బాలరాజ్, రామచందర్, యూసుఫ్, మంగోల్ శివ కుమార్, శ్రీనివాస్, నరసింహ, సూపర్‌వైజర్‌నరసింహపాల్గొన్నారు.

## గంజాయి విక్రేత అరెస్టు

ఉప్పల్: గంజాయి విక్రేతను అరెస్టు చేశారు. ఈ ఘటన ఉప్పల్ ఎక్సైజ్‌పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది.ఎక్సైజ్ సీఐ ఓంకార్ కథనం ప్రకారం.. మల్లాపూర్, ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారం మేరకు మున్సిపల్ గ్రౌండ్, మల్లాపూర్‌లో అదుపులోకి తీసుకున్నారు. బొల్లారం జనప్రియ ప్రాంతానికి చెందిన సతీశ్‌కుమార్‌గా గుర్తించారు. అతని నుంచి 1.2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చెశారు. తదుపరి నిందితుడిని విచారణ చేయగా అతను ఒరిస్సా బార్డర్ నుంచి ఎండు గంజాయిని కొనుగోలు చేసినట్లు అంగీకరించాడు. దాన్ని అవసరమైన వారికి ఎక్కువ ధరకు విక్రయించి లాభం పొందుతున్నాడు. ఈ మేరకు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## భార్యాభర్తలపై దాడి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 17: భార్యభర్తలపై దాడి చేసి గాయపరిచిన ఘటనలో ఇరువురిపై కేసు నమోదైన ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి కథనం ప్రకారం..రాజస్థాన్‌కు చెందిన పప్పురామ్, భార్య శైలు పిల్లలతో కలిసి ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, అవుషాపూర్‌లో నివాసం ఉంటూ కిరాణ దుకాణం నిర్వహిస్తున్నాడు. బుధవారం అవుషాపూర్‌కు చెందిన మచ్చ జయశ్రీ పప్పురామ్ కిరాణ దుకాణానికి వెళ్లి రూ.20లు ఇచ్చి రెండు ఐస్ క్రీంలు కొనుగోలు చేశాడు. గంట తరువాత దుకాణానికి వచ్చి రెండు ఐస్ క్రీం లు కరిగిపోయినట్లు చెప్పడంతో డబ్బులు తిరిగి ఇచ్చారు. ఇదే విషయాన్ని జయశ్రీ తన కుమారులైన మచ్చ రాజశేఖర్(రాయల్), విశాల్‌లకు చెప్పడంతో వారు వెళ్లి దుకాణంలో ఉన్న పప్పురామ్ అతని భార్య శైలుపై దాడి చేసి అసభ్యకరంగా ప్రవర్తించి దూషించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు మచ్చ రాజశేఖర్, విశాల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మృతదేహం స్వాధీనం

చర్లపల్లి,ఏప్రిల్17:ఇంట్లో మృతి చెందిన వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్న ఘటన కుషాయి గూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కాప్రా సర్కిల్ హెచ్‌బీకాలనీ, నవోదయనగర్‌లో బొంకూరి యాకుబ్(55)ని వాసముంటున్నాడు. రెండు రోజులుగా ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇంటి తలుపులు తెరిచి చూడగా యాకుబ్ మంచం పక్కన మృతి చెంది కుళ్లిపోయిన స్థితిలో మృతదేహం పడి ఉండటంతో వెంటనే పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గోదాంలో అగ్ని ప్రమాదం

మల్కాజిగిరి ఏప్రిల్ 17: గోదాంలో అగ్ని ప్రమాదం జరిగిన ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మచ్చ బొల్లారం సాయినగర్‌లోని గోదాంలో అగ్ని ప్రమాదం సంభవించింది. శుభకార్యాలకు సంబంధించిన అలంకరణ సామగ్రి ఉన్న గోదాంలో అగ్ని ప్రమాదం జరగడంతో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్నిప్రమాదం సంభవించి ఉంటుందని అగ్నిమాపక అధికారులు భావిస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. దాదాపు రూ. 6 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేశారు. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో అందులో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. భారీగా మంటలు ఎగిసి పడడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
**ARB No. M/KA 838 of 2024**
**Between:-**
**M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant**
**AND**
**LANKELA RAVINDER REDDY & Others ...Opponents**

**NOTICE**

To,
**O-2 PULI SRINATH,**
**S/o.Jayaprakash,**
**R/o.D.No.1-121/46,**
**AVST Colony,**
**Nacharam,**
**Hyderabad.**

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above dispute is posted on **30-05-2025** for your appearance. On that day you have to appear in person at 10:30 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**